# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** తేది.08-03-2017.

## ఇన్‌ఛార్జ్ సి.పి. గారి ఆధ్వర్యంలో మహిళా పోలీసు ఆఫీసర్లు మరియు సిబ్బందికి సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంఘంలో పలు కష్టాలను ఎరుర్కొని, తమ కుటుంబాలని ఉన్నత స్దాయిలో నిలబెట్టడమే కాకుండా, వేరేవారకి ఆదర్శవంతంగా నిలిచిన మహిళలను సత్కరిచడమే కాకుండా, పోలీసు శాఖలో తమ వాధులను ఉన్నతంగా నిర్వహించడంమే కాకుండా, ప్రజలలో పోలీసు ప్రతిష్టను ఇరుమడింప చేసి పలువురికి ఆదర్శవంతంగా నిలిచిన 42 మంది మహిళా సిబ్బంది మరియు 2 మహిళా అధికారులను సన్మానాన్ని శ్రీ ద్వారకా తిరుమల రావు, ఐ.పి.యస్ అడిషినల్.డి.జి సి.ఐ.డి. ఇంచార్జి సి.పి. విజయవాడ నగరం వారి ఆద్వర్యంలో పోలీసు కమీషనర్ ఆఫీసునందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా శ్రీ మతి చెన్నుపాటి వాద్య యక్స్.యం.పి. గారు హజరయ్యారు.

ఇన్‌ఛార్జి సి.పి.గారు మాట్లాడుతూ, ఎన్నో యుగాలుగా మాతృస్వామ్యయే నడుస్తుందని, పురుషులు కన్నా మహిళలు అన్ని రంగాలో ఎంతో ముందుకు వెళ్ళారని అన్నారు. ప్రతి కుటుంబంలో బయటకు వెళ్ళే మహిళలకు జాగ్రత్తలు చెప్పినట్లు, మగాళకి కూడా జాగ్రత్తలు చెప్పాలని, జనాభా నిష్పత్తిలో మహిళలు, పురుషులలో సమానముగా ఉన్నప్పటికి, ఇప్పటికి కొన్ని రంగాల్లో ఇంకా మహిళల సంఖ్య పెరగాల్సి ఉందని అన్నారు.

శ్రీ జి.పాలరాజు గారు మాట్లాడుతూ, విజయవాడ నగర మహిళలకు సురక్షితంగా తీర్చిదిద్ధటానికి, శ్రీ గౌతమ్ సవాంగ్, ఐ.పి.యస్ గారు మహిళ మిత్ర, మహిళా రక్షక్ కార్యక్రమాలు మెదలుపెట్టారని. ఈ కార్యక్రమాలు మొదలు పెట్టిన అతి తక్కువ కాలంలోనే 200 మంది ఈవ్ టీజర్లను, పట్టుకోవడమే కాకుండా, సమాజంలో పలు సమస్యలను ఎదుర్కొంటున్న మహిళలకు పరిష్కార మార్గాలు చూపించాలని తెలిపారు మహిళా భద్రతే ఏ సమాజ భద్రత ప్రమాణాలపైన గీటురాయని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఇంచార్జి శ్రీ ద్వారకా తిరుమల రావు, ఐ.పి.యస్ అడిషినల్.డి.జి సి.ఐ.డి. గారు, జాయింట్ సి.పి. శ్రీ హరికుమార్ ఐ.పి.యస్. గారు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐ.పి.యస్. గారు, శ్రీ పాలరాజు ఐ.పి.యస్. గారు, క్రాంతిరాణా టాటా ఐ.పి.యస్.గారు, శ్రీమతి శ్రావణి, ఎ.సి.పి నార్త్, శ్రీమతి సహెరా ఇన్‌స్పెక్టర్ నున్న, ఇతర ఎ.సి.పి, విజయవాడ సిటి ఇన్‌స్పెక్టర్స్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

---xx---